# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

## తెలంగాణ రౌండప్

శుక్రవారం | 21 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


## హైడ్రా విధుల్లో డీఆర్ఎఫ్ పాత్ర చాలా కీలకం

- ఔట్ సోర్సింగ్ విధానంలో 357 మందిని తీసుకున్న హైడ్రా
- అంబర్‌పేట పోలీసు శిక్షణ మైదానంలో వారం రోజుల పాటు శిక్షణ
- ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్పందించాలన్న రంగనాథ్



-6 లో

దుండిగల్ సర్వే నెం.454 ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్ కూల్చివేత..



# ప్రభుత్వ భూమిలో... గెస్ట్‌హౌస్ కూల్చివేత

### దుండిగల్ సర్వే నెంబర్ 454 అసైన్డ్ భూమి ఆక్రమణతో గెస్ట్‌హౌస్ నిర్మాణం..

అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో అధికారులను బట్టి "చర్యల మొరాయింపు" కూడా మామూలే..!ఒక్కోచోట, ఒక్కో విధంగా వ్యవహరించడం సర్వసాధారణంగా జరిగే ప్రక్రియనే..! గురువారం దుండిగల్ సర్వే నెం.454 ప్రభుత్వ స్థలంలో కూల్చివేసిన అక్రమ గెస్ట్‌హౌస్ నిర్మాణంపై.. బాధ్యత గల పౌరులు ఫిర్యాదు చేస్తేనో..! జిల్లా అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాలు జారీ చేస్తేనో..! చర్యలు తీసుకునే స్థితిలో దుండిగల్ రెవెన్యూ అధికారులు ఉండటం బాధాకరం.. మండలంలో తహశీల్దార్, ఆర్ఐ, విఆర్ఏల విధులేంటి..? భూ పరిరక్షణకై ప్రత్యేకంగా నియమించబడిన రెవెన్యూ అధికారులు.. స్థానికుల ఫిర్యాదులను బేఖాతర్ చేయడం..? చివరికి అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదుతో చర్యలకు ఆదేశిస్తేగాని కూల్చివేతలు తీసుకోవడం అధికారుల నిర్లక్ష్యపు విధులకు నిదర్శనం.. దుండిగల్ తహశీల్దార్ ఇప్పటికే సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో చర్యలు తీసుకోకుండా,కొందరు కబ్జాదారులకి సహకరిస్తున్నారని "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలు వచ్చినా చర్యలు శూన్యం.. స్థానిక ఆర్ఐ, విఆర్ఏల పర్యవేక్షణ లేదా..? పరధ్యానమా..? అనేది జిల్లా అడిషనల్ కలెక్టర్, మల్కాజిగిరి ఆర్డీవో దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 20:

- దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామ శివారు 453,454, ప్రభుత్వ భూమి ఆక్రమణ..
- 2024 అక్టోబర్ 21న, గత జనవరిలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు..
- మూడు రోజుల క్రితం ఆకుల సతీష్‌పై బెదిరింపులకు పాల్పడిన ఆక్రమణ దారుల ఆడియో వైరల్..
- ప్రభుత్వ బోర్డుపెట్టి నిర్మాణాలను కూల్చి వేయాలని అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు..
- మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ సూచనలతో దుండిగల్ తహశీల్దార్ చర్యలు..
- సంబంధిత 454 ప్రభుత్వ స్థలంలో 2025 ఫిబ్రవరి 19న రెవెన్యూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు..
- దుండిగల్ రెవెన్యూ అధికారుల నిర్వాకం అసంపూర్తి వివరాలతో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు..
- గురువారం దుండిగల్ ఆర్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో జేసిబితో రెవెన్యూ సిబ్బంది కూల్చివేత..



-2లో

గెస్ట్‌హౌస్ గేటుని జేసిబితో కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు..

---

# పరికి చెరువు ఆక్రమణలపై.. "హైడ్రా" కొరడా..

### జేసిబికి అడ్డుపడి బోరుమన్న బాధితులు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఫిబ్రవరి 20:** హైడ్రా బుల్డోజర్‌లు కుత్బుల్లాపూర్‌లో అడుగు పట్టాయి.. గాజులరామారం మహదేవ పురంలోని పరికి చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ ఆక్రమణలపై చెరువు పరిరక్షణా సమితి ఫిర్యాదుతో హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ దర్యాప్తు చేపట్టింది..
పరికి చెరువు 60 ఎకరాలకు పైగా ఉండేదని.. ఇప్పటికే చాలావరకు కబ్జా అయ్యిందని హైడ్రాకు ఫిర్యాదు చేశారు.. సుదీర్ఘ విచారణ అనంతరం గురువారం కబ్జాకు గురైనట్లు నిర్ధారణకు వచ్చిన హైడ్రా అధికారులు, పరికి చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న రెండు కట్టడాలతో పాటు.. పునాదుల దశలో ఉన్న మరో రెండు నిర్మాణాలను గురువారం హైడ్రా సిబ్బంది తొలగించారు..



- కబ్జాదారులని వదిలేసి.. కొనుగోలు చేసిన పేదలను నష్ట పరచడంపై విమర్శలు..
- స్వల్ప ఉద్రిక్తతలతో పోలీసు బందోబస్త్‌తో కూల్చివేతలు..
- కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం పరికి చెరువు ఆక్రమణలపై హైడ్రా కూల్చివేతలు..
- రెండు నిర్మాణాలతో పాటు, పునాది దశలో ఉన్న రెండు కట్టడాలను కూల్చివేసిన హైడ్రా..
- 50 గజాల స్థలాన్ని బాలకృష్ణ అనే వ్యక్తి వద్ద రూ.15 లక్షలకు కొనుగోలు చేసినట్లు వెల్లడి..

-3లో

---

# సమీకృత పాఠశాలల నిర్మాణాలకై.. స్థల సేకరణలో కలెక్టర్ గౌతమ్..

- మేడ్చల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ,బీసీ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నిర్మాణాలకు కసరత్తు..
- ఒక్కో మండలానికి 20 ఎకరాలు ప్రభుత్వ భూమిని సేకరిస్తున్నట్లు తెలిపిన కలెక్టర్..
- వివిధ మండలాల్లో పరిశీలించిన భూ వివరాలను కమీషనర్ శశాంకకి వివరించిన కలెక్టర్ గౌతమ్..
- కూకట్‌పల్లిలో సర్వే నెంబర్ 1009 హౌసింగ్ బోర్డ్‌లో స్థలం వివరాలు..
- కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్వే నెం.220లో 20 ఎకరాలు..
- కాప్రా మండలం జవహర్‌నగర్ సర్వే నెం.12 లో 20 ఎకరాలు భూమిని పరిశీలించిన అధికారులు..

-4 లో

స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమీషనర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



---



## ఎండోమెంట్ పర్యవేక్షణలో.. హుండి లెక్కింపు..

- దేవాదాయ శాఖ అధికారి ప్రణీత్ కుమార్,ఆలయ సిబ్బంది, భక్తుల సమక్షంలో లెక్కింపు..
- సూరారం శ్రీకట్టమైసమ్మ తల్లి జాతర హుండీ ఆదాయం రూ.3,03,856 రూపాయలు..

-4 లో

దుండిగల్ సర్వే నెం.454 ప్రభుత్వ భూమిలో గెస్ట్‌హౌస్ కూల్చివేత..




# ప్రభుత్వ భూమిలో...

# గెస్ట్‌హౌస్ కూల్చివేత

## దుండిగల్ సర్వే నెంబర్ 454 అసైన్డ్ భూమి ఆక్రమణతో గెస్ట్‌హౌస్ నిర్మాణం..

- దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామ శివారు 453,454, ప్రభుత్వ భూమి ఆక్రమణ..
- 2024 అక్టోబర్ 21న, గత జనవరిలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు..
- మూడు రోజుల క్రితం ఆకుల సతీష్‌పై బెదిరింపులకు పాల్పడిన ఆక్రమణ దారుల ఆడియో వైరల్..
- ప్రభుత్వ బోర్డుపెట్టి నిర్మాణాలను కూల్చి వేయాలని అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు..
- మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్ సూచనలతో దుండిగల్ తహశీల్దార్ చర్యలు..
- సంబంధిత 454 ప్రభుత్వ స్థలంలో 2025 ఫిబ్రవరి 19న రెవెన్యూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు..
- దుండిగల్ రెవెన్యూ అధికారుల నిర్వాకం అసంపూర్తి వివరాలతో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు..
- గురువారం దుండిగల్ ఆర్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో జేసిబితో రెవెన్యూ సిబ్బంది కూల్చివేత..




అక్రమ నిర్మాణాల కూల్చివేతల్లో అధికారులను బట్టి "చర్యల మొరాయింపు" కూడా మామూలే..!ఒక్కోచోట, ఒక్కో విధంగా వ్యవహరించడం సర్వసాధారణంగా జరిగే ప్రక్రియనే..! గురువారం దుండిగల్ సర్వే నెం.454 ప్రభుత్వ స్థలంలో కూల్చివేసిన అక్రమ గెస్ట్‌హౌస్ నిర్మాణంపై.. బాధ్యత గల పౌరులు ఫిర్యాదు చేస్తేనో..! జిల్లా అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాలు జారీ చేస్తేనో..! చర్యలు తీసుకునే స్థితిలో దుండిగల్ రెవెన్యూ అధికారులు ఉండటం బాధాకరం.. మండలంలో తహశీల్దార్, ఆర్ఐ, విఆర్ఏల విధులేంటి..? భూ పరిరక్షణకై ప్రత్యేకంగా నియమించబడిన రెవెన్యూ అధికారులు.. స్థానికుల ఫిర్యాదులను బేఖాతర్ చేయడం..? చివరికి అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదుతో చర్యలకు ఆదేశిస్తేగాని కూల్చివేతలు తీసుకోవడం అధికారుల నిర్లక్ష్యపు విధులకు నిదర్శనం.. దుండిగల్ తహశీల్దార్ ఇప్పటికే సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో చర్యలు తీసుకోకుండా,కొందరు కబ్జాదారులకి సహకరిస్తున్నారని "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలు వచ్చినా చర్యలు శూన్యం.. స్థానిక ఆర్ఐ, విఆర్ఏల పర్యవేక్షణ లేదా..? పరధ్యానమా..? అనేది జిల్లా అడిషనల్ కలెక్టర్, మల్కాజిగిరి ఆర్డీవో దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 20:

సర్వే నెం.454 ప్రభుత్వ భూమిలో దుండిగల్ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డుపై అసంపూర్తి వివరాలు (ఇది ప్రభుత్వ స్థలం) అని మాత్రమే ఉండటం, అక్రమార్కులకు అనుకూలంగా మారే అవకాశం ఉందని సతీష్ ఆరోపించారు.. సదరు బోర్డుపై దుండిగల్ మండలం, గ్రామం, సర్వే నెంబర్, వివరాలు లేకుండానే మొక్కుబడిగా బోర్డు పెట్టారని, తక్షణమే బోర్డును సవరించి సరైన హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు..





గెస్ట్‌హౌస్ గేటుని జేసిబితో కూల్చివేస్తున్న రెవెన్యూ అధికారులు..

దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామ శివారు సర్వే నెంబర్ 454 ప్రభుత్వ భూమిని సుమారు 5 ఎకరాలు ఆక్రమించుకొని, అక్రమంగా గెస్ట్‌హౌస్ నిర్మాణంపై గతేడాది (2024) అక్టోబర్ 21న, గత జనవరిలో ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ.. స్థానిక అధికారులు చర్యలు తీసుకోకపోవడం..! ఫిర్యాదు దారుడు ఆకుల సతీష్ పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయగా..! ఆగ్రహించిన గెస్ట్‌హౌస్ యజమాని..! మూడు రోజుల క్రితం ఆకుల సతీష్‌కి ఫోన్ చేసి ఇష్టానుసారంగా దూషించినట్లు బాధితుడు ఆరోపించారు.. దీతో సీరియస్‌గా తీసుకున్న ఆకుల సతీష్ బృందం బుధవారం అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి ఆక్రమణ దారుల బెదిరింపుల వ్యవహారాన్ని ప్రస్తావించారు..అదేవిధంగా సంబంధిత ప్రభుత్వ స్థలంపై చర్యలు తీసుకోవాలని కోరారు.. వెంటనే స్పందించిన అధికారులు బుధవారం ప్రభుత్వ భూమిలో రెవెన్యూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసిన అధికారులు..! గురువారం కూల్చివేతలు చేపట్టడంపై రెవెన్యూ అధికారులకి ఆకుల సతీష్ ధన్యవాదాలు తెలిపారు.. ప్రజాస్తులు ఆక్రమించుకున్న వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజాస్తుల పరిరక్షణకు ఎంతవరకైనా పోరాడుతామని ఆకుల సతీష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు..



గెస్ట్‌హౌస్‌లో హద్దులు సూచించే గ్రీన్ మ్యాట్‌ను తొలగింపు..



కుప్పకూలిన గెస్ట్‌హౌస్ నిర్మాణం..

దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో, ఫిబ్రవరి 14న రెవెన్యూ కూల్చివేతలు అధికారుల ఫోటోషూట్ చర్యలకు నిదర్శనం.. మరోవైపు హైకోర్టు ఆర్డర్ ఫ్లెక్సీని సైతం కూల్చివేసిన అధికారులు.. మల్లంపేట్ కబ్జాదారుని సోదరునికి చెందిన అక్రమ కట్టడాలకు మినహాయింపు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది.. ముడుపులు తీసుకున్న వాటిని వదిలేసి, ఇతరులవి పాక్షికంగా కూల్చివేశారని స్పష్టమవుతుంది.. అవికూడా ఓ అక్రమ షెడ్డును మళ్ళీ నిర్మించినా తహశీల్దార్ పట్టించుకోకపోవడం విశేషం.. మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్, మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్, దృష్టి సారించి సర్వే నెం.120 ప్రభుత్వ భూమి కబ్జాలను తొలగించి స్వాధీన పరచుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

పరికి చెరువులో ఆక్రమణలను కూల్చివేస్తున్న హైడ్రా బుల్డోజర్..



# పరికి చెరువు ఆక్రమణలపై...
# "హైడ్రా" కొరడా...

## జేసిబికి అడ్డుపడి బోరుమన్న బాధితులు..



ఓ బాధితుడు జేసిబికి అడ్డుపడి రోదిస్తున్న దృశ్యం..


- కబ్జాదారులని వదిలేసి.. కొనుగోలు చేసిన పేదలను నష్ట పరచడంపై విమర్శలు..
- స్వల్ప ఉద్రిక్తతలతో పోలీసు బందోబస్త్‌తో కూల్చివేతలు..
- కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం పరికి చెరువు ఆక్రమణలపై హైడ్రా కూల్చివేతలు..
- రెండు నిర్మాణాలతో పాటు, పునాది దశలో ఉన్న రెండు కట్టడాలను కూల్చివేసిన హైడ్రా..
- 50 గజాల స్థలాన్ని బాలకృష్ణ అనే వ్యక్తి వద్ద రూ.15 లక్షలకు కొనుగోలు చేసినట్లు వెల్లడి..



**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఫిబ్రవరి 20:** హైడ్రా బుల్డోజర్‌లు కుత్బుల్లాపూర్‌లో అడుగు పట్టాయి.. గాజులరామారం మహదేవ పురంలోని పరికి చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్ ఆక్రమణలపై చెరువు పరిరక్షణా సమితి ఫిర్యాదుతో హైడ్రా కమిషనర్ ఏవి.రంగనాథ్ దర్యాప్తు చేపట్టింది.. పరికి చెరువు 60 ఎకరాలకు పైగా ఉండేదని.. ఇప్పటికే చాలావరకు కబ్జా అయ్యిందని హైడ్రాకు ఫిర్యాదు చేశారు.. సుదీర్ఘ విచారణ అనంతరం గురువారం కబ్జాకు గురైనట్లు నిర్ధారణకు వచ్చిన హైడ్రా అధికారులు, పరికి చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న రెండు కట్టడాలతో పాటు.. పునాదుల దశలో ఉన్న మరో రెండు నిర్మాణాలను గురువారం హైడ్రా సిబ్బంది తొలగించారు..



బాలకృష్ణ అనే కబ్జాదారుడు తనకు విక్రయించాడని బాధితుడు మీడియాకు చెబుతున్న దృశ్యం..



కూల్చివేసిన ప్లాట్‌లను విక్రయించిన బాలకృష్ణ. ఫైల్ ఫోటో..

## కబ్జాదారుడు బాలకృష్ణ విక్రయించాడు: బాధితుడు..

హైడ్రా కూల్చివేతల్లో ఇళ్ళు కోల్పోయిన ఓ బాధితుడు జేసిబికి అడ్డుపడి బోరున విలపించడం స్థానికులను కంటతడి పెట్టించింది..అడ్డుపడి నప్పటికీ పోలీసులు అతనిని పక్కకు తీసుకేళ్ళి కూల్చివేతలు చేపట్టారు.. మరోవైపు మీడియాతో మాట్లాడిన బాధితుడు సంబంధిత పరికి చెరువు కబ్జా స్థలం బాలకృష్ణ అనే వ్యక్తి తనకు రూ.15 లక్షలకు విక్రయించాడని ఆరోపించాడు..ఎప్పడో కొనుగోలు చేసి, పైసా పైసా కూడబెట్టి ఇళ్ళు నిర్మించుకునే క్రమంలో తనను కుటుంబంతో రోడ్డు పడేశారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.. ఏదిఏమైనప్పటికీ ప్లాట్‌లు చేసి విక్రయించిన బాలకృష్ణపై కఠిన చర్యలు చేపట్టి, బాధితులకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు..

# సమీకృత పాఠశాలల నిర్మాణాలకై.. స్థల సేకరణలో కలెక్టర్ గౌతమ్..

## స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమీషనర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



పరిశీలించిన భూముల వివరాలను కమిషనర్‌కి వివరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్.



- మేడ్చల్ జిల్లా ఎస్సీ,ఎస్టీ,బీసీ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ నిర్మాణాలకు కసరత్తు..
- ఒక్కో మండలానికి 20 ఎకరాలు ప్రభుత్వ భూమిని సేకరిస్తున్నట్లు తెలిపిన కలెక్టర్..
- వివిధ మండలాల్లో పరిశీలించిన భూ వివరాలను కమీషనర్ శశాంకకి వివరించిన కలెక్టర్ గౌతమ్..
- కూకట్‌పల్లిలో సర్వే నెంబర్ 1009 హౌసింగ్ బోర్డ్‌లో స్థలం వివరాలు..
- కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్వే నెం.220లో 20 ఎకరాలు..
- కాప్రా మండలం జవహర్‌నగర్ సర్వే నెం.12 లో 20 ఎకరాలు భూమిని పరిశీలించిన అధికారులు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 20:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడానికి వివిధ మండలాలలో పరిశీలించిన భూముల వివరాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమీషనర్ శశాంకకు వివరించారు. గురువారం ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మించడానికి కూకట్‌పల్లిలోని సర్వే నెంబర్ 1009 లోని హౌజింగ్ బోర్డు స్థలాల వివరాలను ప్లాన్ ప్రకారం కమీషనరుకు వివరించారు.. అనంతరం కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం సర్వే నెం.220 లో 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కమీషనరు, కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించారు.. అనంతరం కాప్రా మండలం జవహర్‌నగర్ లోని సర్వే నెంబర్ 12 లో 20 ఎకరాల స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి గాను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మ్యాప్‌ల ద్వారా వివరాలను తెలియజేశారు..



ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, కూకట్‌పల్లి తహశీల్దార్ స్వామి, కాప్రా తహశీల్దార్ సుచరిత, కుత్బుల్లాపూర్ తహశీల్దార్ రెహమాన్ తదితరులు భూ పరిశీలనలో పాల్గొన్నారు.





# ఎండోమెంట్ పర్యవేక్షణలో.. హుండి లెక్కింపు..

- దేవాదాయ శాఖ అధికారి ప్రణీత్ కుమార్,ఆలయ సిబ్బంది, భక్తుల సమక్షంలో లెక్కింపు..
- సూరారం శ్రీకట్టమైసమ్మ తల్లి జాతర హుండీ ఆదాయం రూ.3,03,856 రూపాయలు..

**దుండిగల్, పెన్ పవర్, ఫిబ్రవరి 20:** కుత్బుల్లాపూర్ మండలం సూరారం శ్రీ కట్టమైసమ్మ తల్లి ఆలయాన్ని, స్థానికుల ఫిర్యాదు, కోర్టు ఉత్తర్వుల ప్రకారం, దేవాదా య ధర్మాదాయ శాఖ అధికారులు జాతరకు మూడు రోజుల ముందు ఆలయాన్ని స్వాధీన పరుచుకున్న విషయం తెలిసిందే.. జాతరకు ముందు సుమారు ఎనిమిది హుండీలను సీల్ వేసిన ఎండోమెంట్ అధికారులు, ఈ ఒక్కసారి జాతర నిర్వహణను సూరారం వాసులకే అప్పగిస్తున్నట్లు ఆలయ ఈఓ కృష్ణమాచార్యులు పత్రికా ప్రకటన చేసిన విషయం కూడా తెలిసిందే.. అయితే జాతరకు సంబంధించిన హుండీలను గురువారం లెక్కించినట్లు కృష్ణమాచార్యులు తెలిపారు.. గురువారం కట్ట మసమ్మ తల్లి హుండీ లెక్కింపు అనంతరం ఆదాయ వివరాలతో పత్రికా ప్రకటన జారీచేశారు..

హుండీలు తేదీ 20-2- 25న ఉదయం 11-00 గంటలకు దేవాలయం మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరవేక్షణ అధికారి ప్రణీత్ కుమార్ పర్యవేక్షణలో, దేవాలయ సిబ్బంది భక్తుల సమక్షంలో హుండీల సీల్‌ను తొలగించారు.. హుండీ ఆదాయ రూ.3,03,856 లుగా వచ్చిందని పేర్కొన్నారు.. సంబంధిత హుండీ నగదును నిబంధనల ప్రకారం రూపాయలు దేవాలయానికి చెందిన బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు శ్రీ కట్టమైసమ్మతల్లి దేవాలయ ఈవో కృష్ణమాచార్యులు తెలియజేశారు.



సూరారం శ్రీ కట్టమైసమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపు..

# మాకే ఫైన్ వేస్తారా? మీకు కట్ చేస్తాం!


**విద్యుత్తు-ట్రాఫిక్ సిబ్బంది తీరు నివ్వెర పరిచిన వైనం**

**నువ్వలా చేస్తే.. నేనిలా చేస్తానన్నట్టుగా వ్యవహారం**

**చలానా వేసినందుకు విద్యుత్తు సిబ్బంది కినుక**

**ట్రాఫిక్ సిగ్నళ్లకు కరెంట్ కట్**

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రభుత్వ విభాగల ఉద్యోగులైతే నిబంధనలను భేషుగ్గా ఉల్లంఘించవచ్చునా? ఒకరి ఉల్లంఘనలను మరొకరు సహృదయంతో మన్నించాలనే రూల్స్ ఏమైనా ఉన్నాయా? ఏమో.. విద్యుత్తు శాఖలోని ఆ సిబ్బంది తీరు ఇలాగే ఉంది. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఒకే బైక్‌పై ముగ్గురు వెళుతుండడం గమనించిన పోలీసులు నిబంధనల మేరకు జరిమానా విధించారు. దీనికి ప్రతిగా పట్టణంలోని రెండు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నళ్లకు విద్యుత్తు సరఫరా నిలిపివేశారు ఆ సిబ్బంది.



నువ్వలా చేస్తే.. నేనిలా చేస్తా అన్నట్టుగా ఉన్న ఈ ఘటన ఇటీవల మెదక్ జిల్లా కేంద్రంలో జరిగింది. ఉద్యోగ విధుల్లో భాగంగానే ట్రిపుల్ రైడ్‌తో వెళుతున్నాం అని చెప్పినా ట్రాఫిక్ పోలీసులు ఫైన్ వేశారని విద్యుత్ శాఖ సిబ్బంది వాపోయారు. అయితే ట్రాఫిక్ చలానాలు సరిచేస్తామని చెప్పినా కూడా సిగ్నళ్లకు విద్యుత్ కనెక్షన్ తీసేశారని ట్రాఫిక్ సీఐ నాగరాజు చెప్పారు. ట్రాన్స్ కో అధికారులతో చర్చించడంతో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు వెల్లడించారు.

# ఎన్నికల ప్రచారంలో ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్ రెడ్డి బెదిరించిన కేసు.. విచారణ వాయిదా

- **అసెంబ్లీ ఎన్నికల సమయంలో బెదిరించారంటూ నోడల్ అధికారి ఫిర్యాదు**
- **పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన కమలాపూర్ పోలీసులు**
- **కేసు కొట్టి వేయాలంటూ కౌశిక్ రెడ్డి పిటిషన్**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించారంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలంటూ కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ జరిపిన హైకోర్టు తదుపరి విచారణను మార్చి 12వ తేదీకి వాయిదా వేసింది.అసెంబ్లీ ఎన్నికల సమయంలో హుజూరాబాద్‌లో ప్రచారం సందర్భంగా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్ రెడ్డి బెదిరించాడని కేసు నమోదైంది. కమలాపూర్ నోడల్ అధికారి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రచారంలో ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్ రెడ్డి బెదిరింపులకు పాల్పడ్డారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. నోడల్ అధికారి ఫిర్యాదుతో పలు సెక్షన్ల కింద కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రస్తుతం ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో కేసు విచారణలో ఉంది. ఈ కేసును కొట్టి వేయాలంటూ కౌశిక్ రెడ్డి గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిపిన హైకోర్టు, తదుపరి విచారణను వాయిదా వేసింది.బండి సంజయ్‌పై నమోదైన కేసును కొట్టివేసిన ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై నమోదైన కేసును నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో బండి సంజయ్ పై కేసు నమోదైంది. బీఆర్ఎస్‌ను దండుపాళ్యం బ్యాచ్‌తో పోల్చారంటూ ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ జరిపిన ప్రత్యేక కోర్టు కేసును కొట్టివేసింది.

# స్వర్ణగిరి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు

**హైదరాబాద్ పెన్ పవర్:**స్వర్ణగిరిలో బ్రహ్మోత్స వాలు గురువారం కొనసాగాయి. ఉదయం యాగశాల ప్రవేశం జరిగింది. తదుపరి అగ్ని మథనం, అగ్ని ప్రజ్వలన కార్యక్రమాలు జరిగాయి. యాగశాలలో మూర్తి కుంభ మండల అగ్ని స్థాపనాది పాంచరాత్ర ఆగమోక్త పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. దివ్యదేశ బహుమానం సమర్పణలో భాగంగా మొట్టమొదటి దివ్యదేశం తమిళనాడు లోని శ్రీ రంగం దివ్య దేశం నుండి ఆలయ ప్రథమ ఆచార్య పురుషులు పరశర లక్ష్మి నృసింహ భట్టర్ స్వామి, శ్రీ రంగనాథ స్వామి వారి శేష వస్త్రం, మాల, అభయహస్తం తీసుకొని వచ్చి స్వర్ణగిరి దేవస్థానమ్ వ్యవస్థపాక ధర్మకర్త మానేపల్లి రామారావు దంపతులకు మానేపల్లి మురళీకృష్ణ దంపతులకు అందచేశారు.


పై కార్యక్రమం లో శ్రీ శ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వేంచేసి తమ మంగళశాసనములు అందించారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించుటకు ఆలయ ధర్మకర్తలు గరుడ పటమును శాస్త్రోక్తంగా ధ్వజ స్థంభం వద్ద ఎగురవేశారు. అనంతరం సంతానం లేని దంపతులకు గరుడ ప్రసాదాన్ని అందించారు.తరువాత శ్రీ స్వామి వారిని సూర్యప్రభ వాహనంలో కొలువుదీర్చి మేళ తాళాలు మంగళ వాద్యాల నడుమ ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగించారు..

## రాజలింగమూర్తి హత్యపై డీఎస్పీ సంపత్ రావు ఏమన్నారంటే?




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజలింగమూర్తి హత్య కేసులో ఇప్పటివరకు ఎవరినీ అదుపులోకి తీసుకోలేదని, మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ సంపత్ రావు తెలిపారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని గతంలో కేసు వేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. నిన్న తన స్వగ్రామం జంగేడు శివారు పక్కీరుగడ్డలో సోదరుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి రాజలింగమూర్తి వెళ్లారు. ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి తిరిగి వస్తుండగా తెలంగాణ బొగ్గు గని కార్మికుల సంఘం కార్యాలయం ఎదురుగా నలుగురు నుండి ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు మంకీ క్యాపులు ధరించి ఆయనను చుట్టుముట్టి, కత్తులు, గొడ్డళ్లతో నరికారు. రాజలింగమూర్తి హత్యపై డిఎస్పీ మాట్లాడుతూ, ఈ హత్యపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఎవరినీ కస్టడీలోకి తీసుకోలేదని ఆయన అన్నారు. హత్య వెనుక ఉన్న ఎవరినీ వదిలి పెట్టేది లేదని డీఎస్పీ స్పష్టం చేశారు. రాజలింగమూర్తితో హంతకులకు భూతగాదాలు ఉన్నాయని, హత్యకు ఇతర కారణాల కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ఇది నిజమేనా:2007లో 299 రూపాయల క్రెడిట్ కార్డు బకాయి..ఇప్పుడు 22 లక్షలకు నోటీస్..




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రెడిట్ కార్డుల బెనిఫిట్స్ ఉపయోగించేటప్పుడు చాలా హ్యాపీగా ఉంటుంది. టైంకు బిల్లులు చెల్లిస్తే ఫర్వాలేదు..కానీ సకాలంలో బిల్లులు కట్టకపోయినా.. గడువు ముగిశాక కొన్ని రోజులకు చెల్లిస్తామంటే మాత్రం పెనాల్టీ మోత మోగిపోతుంది. కొంతమంది క్రెడిట్ కార్డు బిల్లులు చెల్లించడం తరుచుగా మర్చిపోతుంటారు.అదనపు భారంతో తడిసి మోపడవుతుంది. క్రెడిట్ కార్డు బిల్లులు సకాలంలో చెల్లించకపోయినా.. బిల్లులు చెల్లించడం మర్చిపోయినా.. ఇదిగో ఇలా లక్షల్లో పెనాల్టీ నోటీసులు అందుకోవాల్సి వస్తుంది. ఇటీవల ఓ వ్యక్తి క్రెడిట్ కార్డు రూ. 299 ల బకాయికోసం రికవరీ ఏజెంట్ల నుంచి రూ. 22లక్షల డిమాండ్ నోటీసును అందుకున్నాడు. అది చూసి షాక్ తిన్న ఆ వ్యక్తి.. పూర్తి వివరాలు తెలుసుకుంటే.. అతని క్రెడిట్ కార్డుపై 2007లో రూ. 299 బాకీ ఉంది.. అది సంవత్సరాలుగా చెల్లించబడలేదు..ఇప్పుడది పెనాల్టీలతో కలిసి రూ. 22లక్షలకు చేరింది. ఇందులో కార్డుపై 45శాతం కాంపౌండింగ్, లేట్ ఫీజులు ఇతరత్రా కలుపుకొని ఇంత పెద్ద మొత్తంగా చెల్లించాలని డిమాండ్ నోటీసులు పంపారు. అయితే అతను రూ. 22లక్షలు చెల్లించాడా లేదా అనేది సరియైన వివరాలు లేవు గానీ.. క్రెడిట్ కార్డు బిల్లులు సకాలంలో చెల్లించడం, లేదా చెల్లించడం మర్చిపోవడం గానీ అస్సలు చేయొద్దని ఈ మేసేజ్ ఇస్తోంది ఈ న్యూస్.

## కుక్కల దాడిలో జింకకు గాయాలు

**నల్గొండ: పెన్ పవర్:**మర్రిగూడెం మండలం దామెర భీమనపల్లి గ్రామ శివారులో ఓ రైతు వ్యవసాయ భూమిలో దారుణం చోటు చేసుకుంది. గురువారం ఉదయం 9 గంటల సమయంలో అక్కడ సంచరిస్తున్న వీధి కుక్కలు జింక ను వేటాడాయి. వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉన్న రైతులు ఘటనను చూసి జింకను కాపాడారు. కుక్కల దాడిలో గాయాలపాలై కొట్టుకుంటున్న జింకను పరిశీలించి వెటర్నరీ డాక్టర్ కు సమాచారం ఇచ్చి వైద్యం అందించారు. మండల అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. జింకను అటవీ శాఖ అధికారులు అప్పగించారు. మెరుగైన వైద్యం కోసం ఆటో సహాయం తో మండల వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు .

## గండ్ర వెంకటరమణ రెడ్డే రాజ లింగమూర్తి హత్య చేయించాడు


**జయశంకర్ భూపాలపల్లి పెన్ పవర్:**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి తన అనుచరుల ద్వారా నడిరోడ్డు మీద నా భర్తను హత్య చేయించారని రాజ లింగమూర్తి భార్య.సరళ ఆరోపించారు. అన్ని ఆపేస్తే పది లక్షల రూపాయలు ఇస్తామని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మేడిగడ్డ కేసు గెలుస్తామని అక్కసుతో ఆ భర్తను దారుణంగా హత్య చేయించారు. కొత్త హరిబాబు, రేణిగుంట్ల సంజీవ్, బుర్ర చంద్రయ్య, బుర్ర కొమురయ్య, రేనిగుంట్ల కొమురయ్య మరికొంతమంది కలిసి హత్య చేశారని సరళ ఆరోపించారు.

## హైడ్రా విధుల్లో డీఆర్ఎఫ్ పాత్ర చాలా కీలకం

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ నగరంలో హైడ్రా నిర్వహిస్తున్న విధుల్లో డీఆర్ఎఫ్ బృందాల పాత్ర కీలకమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. డీఆర్ఎఫ్‌లోకి అవుట్ సోర్సింగ్ విధానంలో కొత్తగా నియమితులైన 357 మంది సిబ్బంది శిక్షణ ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాలు, ప్రజల అంచనాలకు అనుగుణంగా హైడ్రా పనిచేస్తోందని ఆయన తెలిపారు. డీఆర్ఎఫ్‌లోకి అవుట్ సోర్సింగ్ విధానంలో నియమితులైన సిబ్బందికి హైదరాబాద్‌లోని అంబర్‌పేట పోలీసు శిక్షణ మైదానంలో వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల ప్రాణాలతో పాటు ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో డీఆర్ఎఫ్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం హైడ్రా విధులు కూడా అదనంగా చేరాయని తెలిపారు. హైడ్రాపై ఉన్న నమ్మకంతో ప్రభుత్వం పలు బాధ్యతలు అప్పగిస్తోందని, వాటిని సక్రమంగా నెరవేర్చాలని ఆయన సూచించారు. ఇటీవల ఇసుక అక్రమ రవాణాను నియంత్రించే బాధ్యతను కూడా హైడ్రాకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ బాధ్యతలను సిబ్బంది ఎంతో శ్రద్ధగా, బాధ్యతతో నిర్వర్తించాలని ఆయన అన్నారు. పోలీసు పరీక్షల్లో కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగం పొందలేని వారిని అవుట్ సోర్సింగ్ విధానంలో తీసుకున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# కృష్ణా నీళ్లు సరిపోవన్నట్టు గోదావరి నీళ్లనూ మళ్లిస్తున్న ఏపీ..



**హైదరాబాద్ పెన్ పవర్:**కృష్ణా నీళ్లు సరిపోవన్నట్టు గోదావరి నీళ్లనూ ఔట్ సైడ్ బేసిన్‌కు ఏపీ మళ్లించుకుపోతున్నదని వైద్యనాథన్ ట్రిబ్యునల్ దృష్టికి తీసుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు ద్వారా 80 టీఎంసీలు, పట్టిసీమ లిఫ్ట్ ద్వారా 100 టీఎంసీలు, చింతలపూడి లిఫ్ట్ ద్వారా 27 టీఎంసీల నీటిని మళ్లిస్తున్నదన్నారు. ఏపీ తరలిస్తున్న ఆ గోదావరి జలాలకు సమానంగా కృష్ణా జలాల్లో తెలంగా ణకు అదనపు కేటాయింపులు చేయాలన్నారు. కృష్ణా నదీ జలాల్లో పెన్నా బేసిన్‌కు 75 శాతం డిపెండబిలిటీతో 98 టీఎంసీలు, యావరేజ్ డిపెండబిలిటీలో 195 టీఎంసీలను తరలిస్తున్నదని చెప్పారు. కృష్ణాలో డ్రైన్ల ద్వారా కృష్ణా డెల్టాకు 75 టీఎంసీల నీటి లభ్యత ఉంటున్నదని, అందులో కొంత భాగం తెలంగాణకు కేటాయించాలన్నారు. ఏపీ క్యాపిటల్ రీజియన్ అభివృద్ధితో కృష్ణా డెల్టా సిస్టమ్‌లో కొంత ఆయకట్టు తగ్గిందని, ఆ మేరకు ఏపీలో నీటి వాడకం కూడా తగ్గిందని, ఆ జలాలను తెలంగాణకు ఇవ్వాలని కోరారు. కృష్ణా జలాలను ఏపీ అడ్డదారిలో ఔట్ సైడ్ బేసిన్‌కు తరలించుకుపోతున్నదని కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ 2 (కేడబ్ల్యూడీటీ 2/బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్) ముందు తెలంగాణ వాదించింది. కృష్ణా బేసిన్‌లోని ప్రజలు నీటి కోసం అల్లాడుతుంటే.. ఏపీ మాత్రం విచ్చలవిడిగా ఔట్‌సైడ్ బేసిన్‌కు ఏటా 323 టీఎంసీలను తరలించుకుపోతున్నదని తెలిపింది. అవసరం ఉన్న వారికి నీటిని ఇవ్వాలిగానీ.. అవసరం తీరి దురాశతో ఎదురుచూసే వారికి కాదని పేర్కొంది. వర్షాకాలంలోనూ తెలంగాణ రైతులు నీళ్లు దొరక్క ఇబ్బందులు పడుతుంటే.. ఏపీ మాత్రం యథేచ్ఛగా కృష్ణా పరివాహకంలోనే లేని ప్రాంతాలకు నీటిని తరలించుకెళ్లిపోతున్నదని ఆక్షేపించింది.

# కేసీఆర్ నుంచి ప్రాణభయముంటే ప్రభుత్వాన్ని సంప్రదించండి: మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కేసు వేసిన రాజలింగమూర్తి హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యపై గాంధీభవన్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డే చంపించినట్లు మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారని అన్నారు. న్యాయపరంగా వెళ్లాలి కానీ.. చంపేస్తారా అని ప్రశ్నించారు.

మంత్రి కోమటిరెడ్డి ఇంకా మాట్లాడుతూ.. "కేసీఆర్, ఆయన కుటుంబం రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంది. వారి అక్రమాలను బయటపెడితే చంపేస్తారా? రూ. కోట్లు పోతే సంపాదించుకోవచ్చు. ప్రాణాలు పోతే తిరిగి వస్తాయా? కాళేశ్వరం ప్రాజెక్టు దోపిడీపై రాజలింగమూర్తి పోరాడాడు. ఆయన హత్య ఘటనపై సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తాం. కేసీఆర్ పై న్యాయపోరాటం చేస్తున్న చక్రధర్‌గౌడ్ కు రక్షణ కల్పిస్తాం. కేసీఆర్ నుంచి ప్రాణభయం ఉన్నవారు ప్రభుత్వాన్ని సంప్రదించాలి" అని కోమటిరెడ్డి అన్నారు.

# రాకేష్ కు సీఎం రేవంత్ చేయూత

**హైదరాబాద్ పెన్ పవర్:**
కండరాల వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోలేకపోతున్న నిరుపేద యువకుడు రాకేష్ గురించి తెలుసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చలించిపోయారు. తక్షణమే రాకేష్ కు కావాల్సిన వైద్య సాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ఉచితంగా వైద్యం అందించడం తో పాటు రాకేష్ కోసం ఛార్జింగ్ వాహనాన్ని కూడా అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు రాకేష్ కుటుంబీకులతో ఫోన్ లో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా ఆదుకుంటామని సీఎం తరపున హామీ ఇచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్య పల్లి గ్రామానికి చెందిన గూళ్ల రాకేష్ చాలా కాలం నుండో మస్కులర్ డిస్ట్రోఫీ అనే కండరాల వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల వ్యాధి తీవ్రత పెరగడం తో నడవలేని పరిస్థితికి వచ్చాడు. అయితే రాకేష్ కు ఆరోగ్యం మెరుగు కావాలంటే ఖరీదైన ఇంజక్షన్లను క్రమం తప్పకుండా ఇవ్వాలని వైద్యులు సూచించారు. పేదరికంలో ఉన్న రాకేష్ కుటుంబం ఖరీదైన వైద్యం చేయించలేకపోతుందని, పత్రికలో వచ్చిన కథనంపై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు. ములకనూరు లోని ఓ ప్రైవేటు కాలేజీలో రాకేష్ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. స్వగ్రామం నుంచి ములకనూరు వెళ్లి రావడానికి చార్జింగ్ వెహికల్ ను కూడా ప్రభుత్వం అందించనున్నది. తమ బిడ్డను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాకేష్ తల్లిదండ్రులు గూళ్ల సమ్మయ్య, లక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

# పాలక మండలి సభ్యుడిపై ఉద్యోగుల ఆగ్రహం

**హైదరాబాద్ పెన్ పవర్:**
తిరుమల పాలకమండలి సభ్యుడు చేసిన వివాదం నేడు పెను దుమారానికి కారణమైంది. ఎప్పుడు లేని విధంగా టీటీడీ పాలకమండలి వర్సస్ టీటీడీ ఉద్యోగుల మధ్య వివాదం రాజుకుంది. తిరుమల శ్రీవారి ఆలయంలోకి మహాద్వారం నుంచి కేవలం ప్రత్యేక హోదాలో ఉన్న వారికే అనుమతి ఉంటుంది. నేరుగా మహాద్వారం నుంచి వెళ్లే అవకాశం.. ప్రధాని, రాష్ట్రపతి, గవర్నర్, సీఎం, టీటీడీ ఛైర్మన్, ఈవో సహా కొంతమందికి వారి కుటుంబ సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుంది. వారు కాకుండా ఇతరులు ఎవరైన వైకుంఠం 1 నుంచి... సుపథం మీద లేదా బయోమెట్రిక్ నుంచి ఆలయంలోకి ప్రవేశించాలి. ఇది టీటీడీ రూల్. కొన్ని సంవత్సరాలుగా తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రత్యేక వ్యక్తులను దర్శనం అనంతరం ఆలయం నుంచి మహాద్వారం గేటు ద్వారా బయటకు పంపుతుంటారు. ఇది రూల్ ఏమి కాదు. ప్రత్యేక వ్యక్తులు,వారికి కావాల్సిన వారు, వీఐపీలు, ఉద్యోగులు, ఇలా ఎవరిని పంపాలని రూల్ లేదు. కాని కొన్ని సంవత్సరాలుగా ఇలా పంపుతూ వచ్చారు. సాధారణ భక్తులను ఆలయం నుంచి బయటకు ఎడమ వైపు నుంచి బయటకు వస్తారు.తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే వీఐపీలు ప్రతి రోజు ఉంటారు. ఇలా వచ్చేవారు మహాద్వారం గేటు తీయించి గోపురం వచ్చేలా ఫొటోలకు ఫోజులివ్వడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో సాధారణ భక్తుల సైతం ఇలా వచ్చి ఫొటోలు తీసుకునే వాళ్లు. అయితే భక్తుల రద్దీ విపరీతకంగా పెరిగిపోవడంతో ఆలయం ముందు నిలబడి ఫొటోలు తీసుకునేందుకు సామాన్య భక్తులకు నిరాకరించారు. వీఐపీలకు సంబంధించిన వ్యక్తులు తప్ప ఎవరిని అటువైపు పంపడంలేదు. ఆలయ మహాద్వారం గేటు నుంచి బయటకు వచ్చి అలవాటుగా ఆలయం ముందు ఫొటో సెషన్స్‌కు కేటాయించుకోవడంతో రద్దీ నెలకొంటుంది. ఇటీవల కాలంలో కొంత మంది వీఐపీలు ఫొటో షూట్‌లు చేయడం కూడా వివాదాలు మొదలయ్యాయి. ఆలయం ముందు ఇలాంటివి చేయడంతో మహాద్వారం గేటు నుంచి ఎవరిని అనుమతించొద్దని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఆయన కూడా అందరు భక్తులు వెళ్లే మార్గంలో రాకపోకలు చేస్తున్నారు. వీఐపీలు కొందరు వచ్చినప్పుడు ఆ గేటు తియ్యక తప్పడం లేదు. మీడియాను ఆలయం నుంచి దూరం పెట్టడానికి కూడా దీన్ని యూజ్ చేసుకున్నారని ఆరోపణ ఉంది. టీటీడీ పాలకమండలి సభ్యుడు నరేష్ కుమార్ (కర్ణాటక) తన కుటుంబ సభ్యులు, బంధువులతో స్వామి దర్శనం కోసం వచ్చారు. వైకుంఠ మీదుగా ఆలయంలోకి ప్రవేశించి తిరిగి మహాద్వారం గేటు వద్దకు చేరుకున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న టీటీడీ ఉద్యోగి బాలాజీని గేటు తీయాలని సూచించారు. ఆయన సున్నితంగా ఇటు వైపు అనుమతి లేదు ఈ వైపు వెళ్లాల్సిందిగా తెలిపారు. నేను బోర్డ్ మెంబర్ గేటు తియ్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగి సైతం కొంత ఆగ్రహంతో మాకు ఎవరిని పంపకండి అని చెప్పారు సార్. అటువైపు వెళ్లండి అన్నారు. దీంతో నరేష్ కుమార్ కోపంతో ఉద్యోగిపై బూతు మాటలతో విరుచుకుపడ్డాడు. ఆలయంలో ఉన్నానన్న విచక్షణ కూడా లేకుండా ఉద్యోగిపై థర్డ్ క్లాస్ నా కొ××× పోరా బయటికి అంటూ బూతు మాటలతో విరుచుకుపడ్డాడు. అక్కడే ఉన్న టిటిడి విజిలెన్స్ అధికారిని పిలిచే ఉద్యోగిని బయటికి పంపే వరకు ఊరుకోలేదు. టీటీడీ విజిలెన్స్ అధికారులు ఎంత సర్ది చెప్పే ప్రయత్నం చేసినవ ఊరుకోకుండా ఆగ్రహం వ్యక్తం చేశారు. తరువాత టీటీడీ విజిలెన్స్ అధికారులు గేటు తీసి బయటకు వచ్చినా కూడా ఆగ్రహంతోనే ఉన్నారు. ఇది మొదటిదేమీ కాదు.. మీడియా అక్కడే ఉండగా ఈ విషయం జరగడంతో వెలుగులోకి వచ్చింది తప్ప తెలియకుండా ప్రతిరోజు ఇది వివాదం వీఐపీలు... ఉద్యోగులు మధ్య జరుగుతూనే ఉందివిధుల్లో ఉన్న ఉద్యోగి పట్ల బోర్డు సభ్యుడు వ్యవహరించిన తీరును టీటీడీ ఉద్యోగ సంఘాలు, వామపక్ష సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్యోగి పట్ల బోర్డు సభ్యుడు ఇలా వ్యవహరించడంతో ఆయనపై తిరుగుబాటు జెండా ఎగరేసారు ఉద్యోగులు. ఆయన వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేయాలని అంటున్నారు. లేకపోతే తామేంటో చూపిస్తామని వార్నింగ్ ఇస్తున్నారు. వామపక్ష సంఘాలు సైతం బోర్డు సభ్యుడి తీరును తప్పుబడుతున్నాయి. ఈ వివాదంపై టీటీడీ అధికారులు, ఛైర్మన్ ఎవ్వరు మాట్లాడడం లేదు.

# ఇల్లందు డిపో చెత్త బస్సులు.. ప్రయాణికుల బేజారు...

**భద్రాద్రి కొత్తగూడెం: పెన్ పవర్:**ఆర్టీసీ ప్రవేశపెట్టిన చెత్త బస్సులు ఎక్కలేక ప్రయాణికులు బేజారవుతున్నారు. బస్సు విరిగిపోతుందా అన్నంత భయం వేస్తోందని ప్రయాణికులు తెలుపుతున్నారు. బస్సు రన్నింగ్లో బాడీ అంతా ఊగిపోతోంది. బస్సు అద్దాలు, టాప్, బడబడా టప టప శబ్దాలతో చెవులు చిల్లులు పడుతున్నాయి. రోడ్లమీద గుంతలు, స్పీడ్ బ్రేకర్లు దాటుతున్న సందర్భాలలో ప్రయాణికులను లేపి ఎత్తేస్తోంది. దీంతో గర్భిణీలు, వృద్ధులు, వికలాంగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తల, కడుపు, బాడీ నొప్పులు వస్తున్నాయి అని అంటున్నారు. ప్రయాణికులు. చెత్త బస్సులు, డొక్కు బస్సులు ఎక్కిన సందర్భాలలో కొందరికి తల తిరుగుతూ వాంతులు కూడా చేసుకుంటున్నారు. దీనికి తోడు బస్సులు మధ్యలో బ్రేక్ డౌన్కు గురై మొరాయిస్తున్నాయి. ఇల్లందు బస్సు డిపో నుండి బస్సు రిపేర్ చేసే వరకు కొన్ని గంటల పాటు ప్రయాణికులు వేచి చూడాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ఈ డొక్కు చెత్త బస్సులకే ఎక్స్ప్రెస్ బోర్డులు. కొత్త బస్సులు ప్రవేశపెట్టాలని సీపీఐ(ఎం)తో పాటు ఇతర రాజకీయ పార్టీలు బస్ డిపో ఎదుట ధర్నాలు చేసి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. డిపో చెకప్కే పరిమిత




మౌతున్న ఆర్ఎం, డిఎం నెలకొసారి ఇల్లందు బస్సు డిపోకు వస్తూ చెకప్లకే ఖమ్మం ఆర్ఎం కొత్తగూడెం డిఎంలు పరిమితం అవుతున్నారని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు అంటున్నారు. ఏడాది పొడవునా డిపో ఆదాయ వ్యయాలు, సిబ్బంది పని విధానం, రికార్డుల పరిశీలనకేనా సందర్శనలు అంటున్నారు పట్టణ ప్రజలు, కొత్త బస్సులు, కొత్త రూట్లు, బస్సు డిపోలో డీజిల్ బంక్ ఏర్పాటు, ప్రయాణికులు, మహిళా కండక్టర్లు సిబ్బందికి సౌకర్యాల ఏర్పాటుపై శ్రద్ధ పెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తక్షణం కొత్త బస్సులు ప్రవేశపెట్టాలి సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ పాత చెత్త, డొక్కు బస్సులు తొలగించి తక్షణం కొత్త బస్సులు ప్రవేశపెట్టి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్ డిపో ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమస్యలు తీర్చడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. ఊగిపోతున్న బస్సులకు కనీసం రిపేరు కూడా చేయడం లేదని ఈ డొక్కు బస్సులే అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్నాయన్నారు.మేము ఉద్యోగులమే ఏమీ చేయలేం మూడు నెలలు ఓపిక పట్టండి కొత్త బస్సులు వస్తాయి డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్పాత చెత్త, డొక్కు బస్సులు, ప్రయాణికుల అవస్థలపై ఆర్ఎం సరిరాం నాయకన్ను నవతెలంగాణ ఫోన్లో సంప్రదించగా మీటింగ్లో ఉన్నాను సమస్యలు డిప్యూటీ ఆర్ఎం భవాని ప్రసాద్ దృష్టికి తీసుకెళ్ళమని చెప్పారు. సమస్యల వారి దృష్టికి తీసుకువెళ్లగా సమస్యలు ఉన్నాయి. మేము ఏమి చేయలేం, మేము ఉద్యోగులమే. రాజకీయ నాయకులం కాదు. అర్జెంటుగా బస్సులు కొనలేము పెట్టలేము. పాతవి రిప్లేస్మెంట్ చేసి కొత్త వాటికి ప్రతి పాదనలు పంపాం. అంతా ఆర్టీసీ హెడ్ ఆఫీస్ నుంచే నిర్ణయాలు కావాలి, మూడు నాలుగు నెలలు పడుతుంది. ఓపిక పట్టాలని అన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశానికి హాజరయిన సునీల్ బన్సాల్

**హైదరాబాద్ పెన్ పవర్:**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ లో భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై ఉపాధ్యాయులు, నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 లక్షల ఆదాయంపై పన్ను మినహాయించడంపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఈ అంశం తమకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన పథకాలనే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అవలంబిస్తుందన్నారు. ఈ సమావేశంలో బి జె ఎల్ పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లాల బిజెపి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదికి రెండు సార్లు సీబీఎస్ఈ పరీక్షలు

**హైదరాబాద్ పెన్ పవర్:**విద్యార్థులకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ఏడాదికి రెండు సార్లు బోర్డు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించనుంది. అన్నీ కుదిరితే 2026 నుంచే ఈ విధానం కార్యరూపం దాల్చనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ఉన్నతాధికారులతో మంగళవారం సమావేశం జరిగింది. దీనికి సంబంధించిన ముసాయిదాను ఏర్పాటుచేయగా.. వచ్చే సోమవారం నుంచి దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇది అమలులోకి వస్తే విద్యార్థులకు పరీక్షల స్ట్రెస్ ఇక ఉండదనే చెప్పాలి. అంతేకాదు వారి స్కోర్ మరింత పెంచుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది. అంతేకాకుండా 2026-27 విద్యా సంవత్సరం నుంచి గ్లోబల్ కరిక్యులమ్ కూడా అందుబాటులోకి తీసుకురావలని సీబీఎస్ఈ బోర్డు యోచిస్తుంది. అంటే ప్రపంచవ్యాప్తంగా అన్ని సీబీఎస్ఈ అనుబంధ స్కూళ్లలో ఒకే విధమైన సిలబస్ ఉంటుందన్నమాట.ఏడాదికి రెండుసార్లు నిర్వహించే బోర్డు పరీక్షల్లో.. విద్యార్థులు ఏ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధిస్తే, వాటినే పరిగణనలోకి తీసుకొంటారు. ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించినా.. విద్యార్థులు రెండుసార్లూ పరీక్షలకు హాజరవ్వడం తప్పనిసరికాదు. జేఈఈ మాదిరిగా 10, 12 తరగతుల విద్యార్థులు కూడా బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరవ్వొచ్చు. ఇది పూర్తిగా విద్యార్థుల ఛాయిస్. అలాగే ఇలా ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షల నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సీబీఎస్ఈ పది, పన్నెండో తరగతి పరీక్షలను ప్రస్తుతం ఫిబ్రవరి-మార్చిలో నిర్వహించి మేలో ఫలితాలు వెల్లడిస్తున్నారు. ఫెయిలైన విద్యార్థులకు జూలైలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఈ పరీక్షల్లోనే ఏదైనా ఒక సబ్జెక్ట్‌లో తమ మార్కులను మెరుగుపర్చుకోవడానికి పాసైన విద్యార్థులకూ అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ విధానం అమలులో ఉంది. అయితే తాజా విధానం అమల్లోకి వస్తే రెండు బోర్డు పరీక్షల మధ్య నిర్ణీత కాల వ్యవధి ఉంటుంది. అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ) ప్రవేశాలపై దీని ప్రభావం ఏ మాత్రం పడకుండా నూతన విద్యా క్యాలెండర్‌ను రూపొందించే అవకాశం ఉంది. దీంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవడానికి తగిన సమయం లభిస్తుంది. ఏడాదికి 2 సార్లు బోర్డు పరీక్షలు నిర్వహించే విధానం 2026 నుంచి అమలు చేసేందుకు కేంద్రం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది.

## పిల్లల్లో తరుచుగా జ్వరం, దగ్గు, వాంతులు..?
# తప్పక తీసుకోవాల్సిన జాగ్రత్తలు



**హైదరాబాద్ పెన్ పవర్:**పిల్లల్లో తరుచుగా మనం జలుబు, జ్వరం, కడుపునొప్పి వంటి సమస్యలు చూస్తుంటాం.. ఇలాంటి సమయంలో బిడ్డ చాలా ఇబ్బంది పడుతుంది. వారిని చూసుకోవడం పేరెంట్స్ కు చాలా కష్టంగా ఉంటుంది. తేలికపాటి అసౌకర్యం నుంచి చికిత్స చేయించాల్సిన స్టేజ్ వరకు ఈ లక్షణాలుంటాయి. ఇవి కాలానుగుణంగా పెరుగుతున్నాయి.పిల్లల్లో ఇలాంటి సమస్యలు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. పిల్లల్లో తరుచుగా జ్వరం, దగ్గు, వాంతులు వస్తే ఏం చేయాలి.. ఎప్పుడు డాక్టర్లను సంప్రదించాలి వంటి అంశాలను తెలుసుకుందాం.

సాధారణంగా 5నుంచి 12 ఏళ్ల వయసు గల స్కూల్ కు వెళ్లే పిల్లల్లో ప్రతి పదిమందిలో ఏడుగురు జ్వరం, జలుబు, గురక, దగ్గు, ముక్కు కారటం, గొంతునొప్పి, వికారం, వాంతులు, కడుపునొప్పి, ఉబ్బరం, తిమ్మిరి, డీహైడ్రేషన్ సమస్య, బాడీ పెయిన్స్, కీళ్ల నొప్పి, మలబద్ధకం, విరేచనాలు వంటి సమస్యలు కనిపిస్తుంటాయి.

వాతావరణంలో ఆకస్మిక మార్పులు, బయటి ఆహారం తినడం, పరిశుభ్రత పాటించకపోవడం వంటి కారణాలతో పిల్లలు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారు. పిల్లల్లో రోగనిరోధక శక్తి ఇంకా అభివృద్ధి దశలో ఉంటుంది కాబట్టి వారు ఎక్కువగా ఇన్ఫెక్షన్లకు గురవుతుంటారు.

పిల్లల్లో జలుబు, జ్వరం, కడుపునొప్పి వంటి సమస్యలు పెరుగుతున్నప్పుడు అనారోగ్యంతో ఉన్న బిడ్డను చూసుకోవడం పేరెంట్స్ కు చాలా కష్టంగా ఉంటుంది. కాలానుగుణ వ్యాధులు పెరుగుతున్నందున పిల్లలను హైడ్రేటెడ్ గా ఉంచటం, ఇంటి ఆహారం ఇవ్వడం, టీకాలు వేయించడం,ఎప్పుడు శుభ్రంగా ఉండటంచాలా అవసరం అంటున్నారు డాక్టర్లు.

పిల్లల్లో ఇలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలినప్పుడు పేరెంట్స్ నిశితంగా పరిశీలించాలి. ఇంటి పరిసరాలు శుభ్రత, అనారోగ్యంతో ఉన్నవారికి పిల్లలను దూరం ఉంచడం, మాస్క్ ధరించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటివి పిల్లల్లో తరచుగా వచ్చే అనారోగ్య సమస్యలనుంచి రక్షించేందుకు అదనపు మార్గాలని చెబుతున్నారు డాక్టర్లు. శ్వాస తీసుకోవడం ఇబ్బంది, నిరంతరం వాంతులు, మందులతో మెరుగుపడని అధిక జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలంటున్నారు.

ఇంకా పిల్లలు అనారోగ్యంతో ఉన్నప్పుడు స్కూల్ కి పంపకూడదు, ఇంట్లో వండిన ఆహారం మాత్రమే ఇవ్వాలి.. జంక్ ఫుడ్స్ కి దూరంగా ఉంచాలి. ముఖ్యంగా చక్కెర ఉన్న ఆహార పదార్థాలను తినకుండా చూడాలి, మరిగించి చల్లార్చిన నీటిని తాగించాలని సూచిస్తున్నారు.

## పత్తి పంట కూపన్ల కోసం లంచం.. ఏసీబీకి పట్టుబడిన వ్యవసాయ అధికారి





**హైదరాబాద్ పెన్ పవర్:**వేసిన పంట చేతికొచ్చే దాకా రైతుకు నిద్ర ఉండని రోజులివి. పోనీ అన్నీ సజావుగా సాగి పంట చేతికొచ్చినా.. సరైన గిట్టు బాటు ధర దక్కుతుందో లేదో అన్న మరో బెంగ. ఇవి చాలవన్నట్టు ప్రభుత్వ ఉద్యోగుల లంచాల వేధింపులు మరోవైపు. పంట వేయడానికి అవసరమైన విత్తనాలు కావాలన్నా లంచం.. పండిన పంట అమ్ముకోవాలన్నా లంచం. డబ్బుపై వ్యామోహంతో ప్రభుత్వ ఉద్యోగులు.. ప్రజలను పీక్కు తినేస్తున్నారు. ఆరుగాలం ఎంతో శ్రమించి పంటను పండించుకున్న ఓ రైతును ప్రభుత్వ వ్యవసాయ అధికారి లంచం పేరుతో వేపుకుతిన్నాడు. ఆ ప్రభుత్వ ఉద్యోగి పేరు.. డి. శాంతన్ కుమార్(%ణ. రాష్ట్రుత్ష్ట్రుఅ ఖబఝ్ఘతీ%). భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల వ్యవసాయ అధికారి. పండించిన పత్తి పంటను విక్రయించడానికి అవసరమైన కూపన్ల జారీ కోసంట రైతు నుంచి రూ.30వేలు డిమాండ్ చేశాడు. ఆ డబ్బు తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు చాకచక్యంగా అతని ఆట కట్టించారు.

## వీడు మామూలోడు కాదు.. 26 కార్లు అద్దెకు తీసుకుని అమ్మేశాడు



**హైదరాబాద్ పెన్ పవర్:**మీరు కార్లను రెంట్ కు ఇస్తున్నారా.? అయితే జాగ్రత్త. ఈ హైదరాబాద్ మహానగరంలో కొందరు కేటుగాళ్లు అద్దె పేరుతో కార్లను తీసుకెళ్లి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. జల్సా చేస్తున్నారు. లేటెస్ట్ గా ఇలాంటి ఘటన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ లో జరిగింది. సెల్ఫ్ డ్రైవ్ పేరుతో కార్లు ఎత్తుకెళ్లిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి ఏకంగా 26 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ నిందితులను మీడియా ముందు ప్రవేశ పెట్టి కేసు వివరాలను వివరించారు. విశ్వ ఫణీంద్ర అనే వ్యక్తి సెల్ఫ్ డ్రైవింగ్ పేరుతో కార్లను అద్దెకు తీసుకుని వాటిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడని చెప్పారు. జగద్గిరి గుట్ట పోలీసులు అతడిని అరెస్ట్ చేసి.. అతని దగ్గర 2కోట్ల 50లక్షల విలువ గల 26కార్లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఫణీంద్రను రిమాండ్ కు తరలించారు. ఫణీంద్రతో పాటు మరో ముగ్గురు అద్దెకు తీసుకున్న కార్ల అమ్మకాల్లో నిందుతులుగా ఉన్నారు . ప్రస్తుతం వారు పరారీలో ఉన్నారని డీసీపీ సురేష్ తెలిపారు.

ఎందుకైనా మంచిది కార్లను రెంట్ కు ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. అద్దెకు తీసుకుంటున్న వ్యక్తి ఎవరు..ఏంటి అని పూర్తి వివరాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకుని అద్దెకు ఇవ్వండి. తొందరపడి అద్దెకు ఇచ్చి మోసపోకండి అని పోలీసులు సూచిస్తున్నారు.

## లక్ష రూపాయల లంచం.. ఏసీబీకి పట్టుబడిన TSCCDCL ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏసీబీకి పట్టుబడని ప్రభుత్వ విభాగం లేదు. పంచాయతీ కార్యదర్శి మొదలు.. తహసీల్దార్, ఎస్ఐ, సీఐ, కలెక్టరేట్ అసిస్టెంట్ వరకూ అన్ని విభాగాల ఉద్యోగులు ఏసీబీ అధికారులకు చిక్కుతున్నారు. అయినప్పటికీ, ఇతర ఉద్యోగులు తమ తీరు మార్చుకోవడం లేదు. పైసలిస్తేనే ఫైలు కదులుతుందని ఖరాఖండిగా చెప్తున్నారు. అడిగినంత ముట్ట చెప్పకపోతే, నీ పని కాదని ముఖం మీదనే చెప్తున్నారు. ఆ సమయంలో సరేనని తలూపుతున్న ప్రజలు.. ఏసీబీ అధికారులకు సమాచారమిచ్చి వారి ఆట కట్టిస్తున్నారు.లంచాలకు అలవాటు పడిన ఓ ప్రభుత్వ ఉద్యోగి గురువారం(ఫిబ్రవరి 20) ఏసీబీ వలకు చిక్కాడు. పట్టుబడిన ఉద్యోగి పేరు.. బొప్పూరి ఆనంద్ కుమార్ . హైదరాబాద్, మసబ్ ట్యాంకులో ఉన్నటువంటి తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. ఆనంద్ కుమార్.. ఓ ఫిర్యాదు దారుడికి సంబంధించిన రూ.33లక్షల బిల్లును ప్రాసెస్ చేయడానికి లక్షాముప్పై మూడు వేలు(రూ.1,33,000) డిమాండ్ చేశాడు. అందులో భాగంగా లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఒకేసారి పెద్ద మొత్తంలో లంచం తీసుకుంటూ ఆనంద్ కుమార్ పట్టుబడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మసబ్ ట్యాంకులోని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి కార్యాలయంలో సోదాలు జరుపుతున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా ఏసీబీ అధికారులు ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచారు.

## మేడిగడ్డ కేసు గెలుస్తామనే నా భర్తను హత్య చేశారు: రాజలింగం మూర్తి భార్య సరళ



**హైదరాబాద్ పెన్ పవర్:**మేడిగడ్డ కుంగుబాటు వ్యవహారంపై కేసు వేసిన నాగవెల్లి రాజలింగమూర్తి దారుణ హత్యపై మృతుడి కుటుంబ సభ్యులు ఫిబ్రవరి 20న ఆందోళనకు దిగారు. హంతకులను పట్టుకునే వరకు అంత్య క్రియలు చేయమని మృతుడి ఫ్యామిలీ ధర్నా చేశారు. మేడిగడ్డ కేసు గెలుస్తాడనే తన భర్తను హత్య చేశారని ఆరోపించారు మృతుడి భార్య సరళ.భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, ఆయన అనుచరులే తన భర్తను హత్య చేయించారని ఆరోపించారు.మరోవైపు ఈ కేసు దర్యాప్తు పోలీసులు స్పీడప్ చేశారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తుండగా చంపిన వారి కోసం పోలీసులుగా లిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని మాజీ కౌన్సిలర్ భర్త లింగ మూర్తి కేసు వేశారు. అయితే.. రాజలింగమూర్తి ఫిబ్రవరి 19న రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. మంకీ క్యాపుల్లో వచ్చిన కొందరు ఆయనపై కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి, చంపారు. మరో వైపు రాజలింగ మూర్తి హత్యను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, ఆయన అనుచరులే చేశారని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను కొట్టి పారేశారు గండ్ర వెంకటరమణా రెడ్డి. మంత్రి ఆరోపణలు నిరాధార ఆరోపణలని అన్నారు. కేసును సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. హరీశ్ కు,తనకు ఈ కేసుతో సంబంధం లేదన్నారు గండ్ర.